# కథ కు కథ

## కందుకూరి లింగరాజు

నాంది :

అప్పుడు డాక్టరే తప్పిపోయిన తన కొడుకుని అదే హాస్పిటల్లో పురుటికి వచ్చి బిడ్డను పోగొట్టుకున్న ధనికుల పెంపుడు కోడల్కి, జాలిపడి ఆ కోడలు మా బిడ్డ వాడే అని ఇస్తాడు. అయినా తన రక్తం పంచుకున్న మమత వీడలేక వాళ్లింటికి వెళ్లి కొడుకుని చూసి వస్తూ వుంటాడు. రోజులు గడిచే సరికి, రాకపోకలు అత్తగారికీ, అనుమానం కూడా అపోహలకు దారి తీస్తుంది.

అదే హాస్పిటల్లో పని చేస్తున్న నర్సు, డాక్టర్ ఒంటరితనం చూసి మోహపడి, ఉచ్చులు పన్ని వివాహం చేసుకుంటుంది. అతని తండ్రి కొడుకు మీద ద్వేషంతో ఆస్తి అతని సంతతికి దక్కేటట్లు వీలునామా వ్రాయడం వల్ల రహస్యం వెదకి, ధనిక కోడలు కొడుకనుకుంటున్న బిడ్డ తన భర్త కొడుకే అని తెలుసుకొని, కొడుకును అప్పగించమని కోర్టులో దావా వేస్తుంది. గెలిచి బలవంతంగా పిల్లవాణ్ణి తెచ్చుకుంటుంది నర్సు.

పెంపకం తెలియని స్థితిలో పాపం ఆఖరుకు ఇల్లునుండి పారిపోయిన వానికోసం వెతకడంకు బయల్దేరుతుంది. డాక్టర్తో, కోడలూ కూడా వెతుకుతారు. నర్సు ప్రమాదానికి గురియై చచ్చిపోతుంది.

అపోహపడ్డ అత్తగారు క్షుభితం అయి, డాక్టరుని తన కొడుకే అనేసి, కోడలుకు సుమంగళీత్వం చేకూరుస్తుంది.

అందరూ శుభం అంటారు.

ఇది 'చిరాగ్ కహా రోష్నీ కహా' అన్న సినిమా కథ.

ఇది కథకు కథ :—

నవ్వు, పారాణి తడారని సరస్వతి రూపి ఐతే తను విజయంగా మళ్లీ పునర్జన్మ ఎత్తేనా అని అనిపించింది కోడల్కి. అంతులేని ఆనందంలో దాగుడు మూతల్లా అక్షింతలు చెవుల్లో మరపు రానియ్యని హేల, బంధు కోటుల్లోని అభినందనాలు. గదంతా నిండిన వెండి మేళాపుల బహుమతులు.

ఒక్కసారి కలయ చూచింది. మెరిసే వివిధ వస్తువుల్లో తళుక్కుమన్న తన బింకం పోటు సింధూరం కూడా ఒక్కసారి వెక్కి వసంలా అయింది. త్రుళ్లిపడింది. తన ప్రతిబింబమేనా?

ఎదురుగా గత నాల్గేళ్ల నుండీ గడిపిన బరువు దినాలు జ్ఞాపకం వస్తున్నాయి. తన గదీ, తన పరిసరాలు, ఆఖరుకు తన బ్రతుకే ఎంత విషాదం అయిపోయి నలిగిపోయిందో అనిపించింది. అందులో అభాండాలు, అపోహలు కూడా నిలువునా రక్తం తోడేసేయి. తను బ్రతికి వున్నా చచ్చి పడ్డట్లే సమానమనుకుంది అప్పుడప్పుడు 'ఎందుకీ నిర్భాగ్య జీవితం' అనుకుని. ఆత్మహత్య చేసుకోవాలన్న తలంపు చెలరేగక పోలేదు. ఆ ఇంటి నుంచి పారిపోవాలన్న దృష్టి కల్గక పోనూ లేదు.

అయినా తను ఏపనీ చెయ్యలేకపోయింది. అన్నీ భరించింది. ఆయనతో పాలు పంచుకొని ఆజన్మాంతం మర్చిపోకుండా చిరస్మరణీయంగా తను బ్రతికి వున్నాళ్లూ కూడా 'బాబుకోసం' అన్న భావన చెయ్యి, కాలు కూడా ఆడనివ్వకుండానే చేసింది. అందులో తను దాసోహం అని మనసా, వాచా అణగిపోయింది.

అప్పుడప్పుడు..... కనువిప్పు విప్పలేని పసిగుడ్డుని హత్తుకున్నపుడు తను జీవించాలనే ఎలుగెత్తు పిలుపులోనే బ్రతికింది. ఆ తర్వాత రోజుల్లో వాని పలుకుల్లో పల్లవికి, మాటల్లో మాణిక్యాలకూ, నడకల్లో నవరత్నాలకు ఆటల్లోని ల్లోని ఆణిముత్యాలకు, తన్ను తనే మర్చిపోయింది. అన్నీ నేరుగా ఆయన ఛాయల్లో పోలికలకు ముడిపెట్టుకుని, తన సంపూర్ణ అర్పణ ఒట్టిపోలేదన్న ఖాయంలో మొగిలిపొట్ట అయ్యింది.

రొమ్ముల్కి హత్తుకుని, ఆయన పోడుగా కథలు చెప్పింది. పాపిట దువ్వి కురిపించింది. తను లేనప్పుడే ఎంతో త్యాగం చేసింది. వీట్ల ఫలితంగా వాడు పెరిగి ముచ్చట అయిపోతే తను తరించింది. ఆయన తరించేదన్న దృష్టిలో వున్నావు సరకం పోయిందని ఆడంబర పడింది.

ఇన్నాళ్లూ కూడా తను మరో ప్రపంచం నిద్రపోయినట్లే అయింది. ఆ వాతావరణంలో ఇంకా ఉడగని వయస్సు, జారని రొమ్ములు, శరీరంలో బిగి కూడా వున్నాయన్న జిజ్ఞాసే లేకున్న ఇప్పటి వరకటి స్థితి ఇప్పుడు తనకు చాంచల్యం, పర్యవేక్షణ, ఆశ, కల్పించినా తను ఒప్పుకోలేదు. ఇవన్నీకూడా ఉన్న పతనానికి దారితీయిస్తున్నా యన్న భావనే ఆందలం ఎక్కుతోంది. ఉచేస్తోంది కూడా.

ఇంక కొద్ది క్షణాలలో డాక్టరు వస్తాడు. వాళ్లంతా కలిసి, వేళాకోళాల మధ్య, ఉగ్రరాత లాగే మాటల వరుసల్లో మెట్లు ఎక్కిస్తారు. తలుపు తీస్తారు. లోపలికి రావడానికే సిగ్గు కప్పుకున్న ఆతన్ని త్రోసి, గది బయట గోల్లంతో చిల్లులమధ్యనుండిచూస్తారు. ఏంజరుగుతుంది? ఎల్లా ఉపక్రమణ అవుతుంది? ఆ చూపులకు స్వర్గాలు వూహించుకుంటూ రొట్టెలు వేసుకుంటూనే చూస్తారు.

డాక్టరు!.......

అప్పుడు ఆ పురిటి సమయంలో ఏ దేవలోకంలో నుండో అశ్వనీ దేవతల్లాగే అవతరించేడనుకుంది. అత్తగారి అమర ఆనందంలో ఆతన్ని దేవతే అనుకుంది. తేరుకున్న తరువాత జరిగిన సముద్ర మథనం విని — వాళ్లంతా చెప్పిన— తనూ ఆరాధనలో పడింది. పైగా తన బాబు తనతోంచి పుట్టిన చీము,రక్తం పంచుకున్న పసిగుడ్డు కళ్లల్లో చూచి సర్వస్వం మర్చిపోయి చేతులు ఎత్తేసింది. అమరమూర్తి అనుకుని ఆనందం వోణి వేసుకుంది.

ఈ నమ్మకం, అర్పణే, ఆ తర్వాత రోజుల్లో కాల అకాల రాకలకు అడ్డు చెప్ప లేక పోయింది. ఆహ్వాన మిచ్చింది. స్వహస్తాల్తో ఫలహారాలు పెట్టింది. అప్పుడు, ఆతను బాబు తనకి సర్వస్వం అన్న సంభూతిలో మైమర్చడం చూస్తే, తనకి హృదయం గుబ గుబలాడి పోయేది.

అవ్యక్తంలో ఆయనేవుంటే, ఈనాటి కన్నెదుట జరిగేవన్నీకూడా తన హృదయానికి అర్పణకు గీటు రాళ్ళయి, తలమానికాలయి వుండేవి. తన ఈ హృదయ ఆందోళన అప్పుడు అమరుకం అయి వుండేది..... అయినా........

డాక్టర్ను ఆయన స్థానంలో వూహించ లేదు. గడచిన మధుర ప్రశాంత యామినీ సంవత్సరాలు ఆయన్ని తనలో భౌతిక ఆధ్యాత్మిక పరంగా పుట్టు మచ్చలు చేసేయి. అవి మర్చి పోలేదు. మరచిపోయే మైకం, గుబాళింపు కూడా తన దగ్గరకు రాలేదు. అందువల్ల డాక్టరుని డాక్టరు గానే చూచింది.

ఇప్పుడు ఆ డాక్టరే తనకు తాళికట్టిన భర్త. ఆయన చోటు భర్తీ చెయ్యడానికి, అత్తగారి కళ్ళల్లోంచి, కోటు తొడుక్కుని, వచ్చేడు. తను ఒప్పుకోలేని కృత్రిమం ఏదో వుందన్న సంభూతి కల్గుతోంది.

ఆనాటినుండే డాక్టరు చూపులన్నీ, తనమీద నుండే ఈ ఉచ్చులు పన్నేడా అన్న ప్రశ్నకు సమాధానం దొరకటం లేదు. ఎంత జడ్జీగా కూర్చొని తన నిర్బంధ ప్రపంచంలోనుండి ఆలోచన సారించినా, బాబుని తన కొడుకుని త్యాగం చెయ్యవలసిన మహత్తర కారణం ఇప్పుడు కల్పించటం

లేదు. అదంతా తనకోసం ఏర అన్నట్లేవుంది. స్పైగా ......

ఇక ఆలోచన సాగించలేక పోయింది. గదిలో చిమ్మిన తన తిలకం ఇప్పుడు మొద్దు బారించింది. "అమ్మా.... కాళ్ళు ఓసారి కళ్ళకద్దుకుంటా తలుపు అవతల ఆతని మాటలు.

"వెయ్యేళ్ళు వర్ధిల్లు నాయనా" అత్తగారు. గొంతుకలో రగ్ధం, కళ్ళు నీళ్ళు తిరిగి, కంఠం అణిగి పోయింది. ఆనందంలో అన్న వాసన వెద జల్లుతూనే వుంది.

ఆయన వస్తాడు. గుండెలు గబగబా కొట్టుకున్నాయి. తనేం చెయ్యాలి? ఇదివరలో అలవాటు ఆహ్వానించి, టీ ఇవ్వడం జ్ఞాపకం తెస్తున్నాయి. కొత్తగా చేరి, బరువెక్కిన తాళి ఇప్పుడు అవన్నీ మర్చి పొమ్మని కసురుతోంది.

జారిన పమిట సరి చేసుకుంది.

"కొన్నేళ్ళ క్రితం .. ఇదే రాత్రి ఓసారి నీలో పీయూషం నింపుకుంది". టోకాయించినట్లు జ్ఞాపకం.

"అప్పుడు ఆయన....ఇప్పుడు ఆయన లేడు.. ఆ ......" ఇక ఆగిపోయింది. ....

"భగవాన్! ఏమిటిది" అంటూనే కుప్పకూలి పోయింది.

ఆతను దగ్గరగా వచ్చినట్లే తెలియలేదు. రెండు భుజాల మీద చేతులు ఒగిసేది, నవ్వురాలేని లోకపు నవ్వులోనే.

"ఒంట్లో బాగోలేదా?" చెవి దగ్గర సన్నంగా.

కాల్చి వాతపెట్టినట్లున్న స్పర్శ "ఇంత పతనం ఎందుకు చేసేరు నన్ను?" కళ్ళల్లోకి సూటిగా చూస్తూనే అడుగు వేసింది.

తెల్లబోయి రెండడుగులు వెనక్కు వేసేడు. చురిక విసిరినట్లే అయ్యింది. ఇన్నాళ్ళూ అవ్యక్తంలో ఏదో మధుర అనుభూతిలో నిడివి సారించిన సందెర, కట్టాళ్ళూ, లోళ్ళూ కూడా ఎంత అసందర్భ అసహజాలుగా వున్నాయేమో అనుకున్నచో నగ్నసత్యం నిల్చింది. ప్రశ్నవెనుక ప్రతి అక్షరం కూడా సూదికుల్లా నుంచుని తన్ని ఇప్పుడు చిత్రవధ చేస్తున్నట్లేవుంది.

ఏం సమాధానం చెప్పాలి? ఎల్లా చెప్పాలి? ఇప్పుడు ఆనాడు, మనసా, వాచా, అర్ధపడే తనకు పుట్టిన పాపను ఆమెకోసం త్యాగం చేసేను. అన్న నమ్మకమే లేనట్లు వుంది. ఆనాటినుండే ఆమెకోసం తను ఇంత వితరణ గుణం చూసేనన్నా అవన్నీకూడా తర్వాత జరిగిన [illegible]టనల్లో నలిగి, మెరిగి, తప్పు అర్ధాలకే తావు తీస్తుంది. ఈనో పెద్ద దొంగక్రింద, కృత్రిమపు స్వభావవ్యక్తి క్రింద జమపడిపోవడం తథ్యం.

పెరిగి పెద్దయిన తర్వాత తండ్రి నుండిభార్య కోసం విడిపోయేడు. ఆవిడకూడా అండగా అట్టే కాలం వుండకుండానే దేవుడివద్దకు వెళ్ళిపోయింది. ఆనాటి ఉద్ధృతంలో త్యాగం చేసినా, మనస్సు గట్టి పడని సన్నివేశంలో ప్రథమ సోపానం దగ్గరే వుండిపోయేడు... ఇక మధ్యలో వచ్చి, మధ్యలో వెళ్ళిన నర్సుకూడా, గాయం మాన్పి తనకు అమరత్వం పూయలేక పోయింది. ఆశ, స్వార్థం కొరకు తన్నితనే బలి పెట్టుకుంది. ఆక్షణంలో ఓపెద హితులు, స్నేహితులు కూడా తనెంత ధీరదృష్టవంతుడో అని అనునయం చేస్తున్నప్పుడే, తన హృదయం తను ఓదార్చుకోలేనప్పుడే, ఆ విచిత్ర నూతన పరిణామంలో పడిపోయ్యేడు తను ఒగ్గేడు.

గతం స్మరించుకోవడంవల్ల, తన జీవితమే అంతనికృష్టంగా సాగిందో అన్నదుఃఖం కల్గింది. అది ఆ ప్రశ్నవల్ల బయటపడేటట్లే లేక, తాత్కాలికంగా కల్గిన ఆసక్తి కూడా నిరాసక్తంగా తయారైంది...

"నీకు ఇష్టం లేదా?" నెమ్మదిగానే అన్నాడు.

"ఇష్టం! కోర్కె! అవన్నీ ఆయనలోనే వెళ్ళి పోయేయి".

"అయితే నువ్వెందుకు [illegible] తలొగ్గేవు?"

"స్త్రీ [illegible] బాబు [illegible] అనవచ్చు నీ లోకం".

"ద్రోహం!!! [illegible]"

"ద్రోహం ఎవరిది? [illegible] ఒడ్డి" నాది ఆయనది వచ్చేసాయి [illegible] దుఃఖంలో మునిగి మనస్సులాయి [illegible] దాన్ని ఆయన మనసులో [illegible]



"విలుకాడు"

—సి. [illegible] రాజు

( [illegible] )

ఎదురు చూచి వుండేదాన్ని.

ద్రోహంకాకపోతే మీ రెండుకు ఇచ్చేరు. నన్ను నా రూపాన్ని, ధనాన్ని, ఎత్తుబడినిచూచి, పెమంత కోర్కెల్లో కాకపోతే ఏతండ్రయినా, రోజుల అయినా పూర్తికాలేని బిడ్డ, అటు గుండెలు పిండే భార్యావియోగంలో వుండి ఇస్తాడా''.

''ఆనాటి నీ జీవన్మరణ పోరాటంలో నా వృత్తి ప్రోత్సహించింది. అదే తప్పు, ద్రోహం అను


# మరులు కొలిపే కొత్త సువాసనతో



అబ్బా! ఎంత వేడి?

పిమోవా టాల్కు పౌడరు

పర్ఫ్యూమ్ ప్రొడక్ట్స్

43, ... బొంబాయి 2.



పిమోవా టాల్కు పౌడరు

డిస్ట్రిబ్యూటర్లు: అకుల శ్రీమన్నారాయణ, న్యూ టెంపిల్ స్ట్రీట్, విజయవాడ.

షా శాంతిలాల్ గులాబ్‌చంద్ చోపడా, కే. ఏ. ఆర్. స్వామిరోడ్డు, రాజమండ్రి.

ADVANCE

# రాంతీర్థ బ్రాహ్మీ ఆయిల్

స్పెషల్ నెం. 1) రిజిష్టర్డు

చుండ్రు, వెంట్రుకలు రాలుట ఆపి, వెంట్రుకలను పట్టువలె ... నల్లగాను చేయు అమూల్యమైన హెయిర్ టానిక్. ... జ్ఞాపకశక్తిని పెంపొందించి, ... నిరంతర శిరోబాధ తగ్గించును.

యోగాసన చార్టు ... చిత్రములో చూపిన వివిధ ... అభ్యాసమువల్ల ఆరోగ్యకరమైన ... పొందండి.

... రు. 3/— లు మాత్రమే.

# శ్రీ రాంతీర్థ యోగాశ్రమం

దాదర్, బొంబాయి 14.


కుంటే నేనేం చెప్పలేను''.

''ఎంత వితరణం. ఆ వృత్తి ధర్మమే తర్వాత రోజుల్లో, రోజూవచ్చి వాణ్ణి చూడమని, ఆడించమని, ముద్దాడమనీ కూడా చెప్పివుంటుంది. దాని వల్ల మీస్వార్థంలో, వైధవ్యంలో మిగిలిన నన్ను ఎన్ని అభాండాలు భరించమందో కూడా తెలియనివ్వలేదు.''

''నిజంగా? నాకు తెలి ...........''

''తెలియదూ? మాయింటికి రావద్దన్నప్పుడు కూడా అత్తగారి మొఖంలో అది మీకు తెలియలేదు. ఎంత అమాయికత్వం? అందుకే కాబోలు మూడు రోజులు తిరగకుండా నర్సును పెండ్లి చేసుకున్నారు? ఎవరికళ్ళు మూయడానికి?''

ఎంత విపరీత సరిథుల్లోకి తను వెళుతున్నాడో ప్రతీ చేష్టకూడా తన నియమిత పాత్ర సలక్షణంగా ప్రదర్శించే నిశ్చ్క్రమించేయి. కోపం వచ్చింది. ''అది నన్ను ..........'' తడబడ్డాడు.

చిన్నగా నవ్వింది ''అదేకోర్టులో దావా వెయ్యమనీ చెప్పింది. అదే నాదగ్గరనుండి నీ కొడుకుని నువ్వు తెచ్చుకోమనీ అంది. ఎంత క్రూరంగా, అమానుషంగా, ఆక్రోధనలు మిన్నుముట్టుతుంటే ఎడబాటు చెయ్యమంది. ఏమంటారు? వృత్తి ధర్మనిర్వహణలో స్వార్థరహిత త్యాగం కాదు అదంతా?''

ఏం మాట్లాడలేక పోయేడు. ఎంతగా పతనమైన జీవితం అయ్యిందే అన్న దుఃఖం క్రమ్ముకుంటే కళ్ళమ్మట నీళ్ళు కారేయి. 'బాబూ' మీదపెట్టుకున్న ఆశలు, ఉన్నతులు, ఈ నవ్యప్రపంచంలోనివి బలి మీద మేకల్లా తలలు త్రెగిపడి పోయేయి. ఇక మిగిలింది శూన్యం. శూన్యంలో తను వెలుతురు చూడలేని చీకటి.

తాళికట్టిన హక్కులో, ఇప్పుడు ఆవిడిని నోరు మూసేసి, శరీరాన్ని బలవంతంగా ఆక్రమించుకొని, నలిపి వెయ్యగలడు. ఆవిడ విముఖత, ద్వేషం, రగుల్కొన్నా ఆరి మసి అయిపోతుంది. పైగా లోకం—ప్రత్యేకంగా అత్తగారు, అనునాయిలూ కూడా తన్ని అభినందిస్తారు. ఉదయపు ప్రథమ చూపులోనే పరిహాసాల కళ్ళక్రింద పిల్లి సాదాల్లా వుంటాయి.

చెయ్యి సాగనేలేదు. హృదయం కుంటు పడింది. నెమ్మదిగానే కిటికీవైపు నడిచేడు. నగిషీలమీద పడ్డ చినుకుల శబ్దం కానేలేదు. ఈ పరిస్థితిలో తను సత్యం అని ప్రమాణం చేసినా ఆమె ఒప్పుకొని అంగీకరించే స్థితిలోలేదు. వినదు. వినలేదు కూడాను.

క్షుభితం అయితే కిటికీ వూచలోంచి దూరంగా, తోటపువ్వులమీద పడ్డ వెలుగు చీకట్లని చూస్తూనే ''ఇంతవరకూ పెంచిన మమకారంలో బాబునైనా నీదగ్గర వుంచుకో గలవా?'' అన్నాడు.

తృళ్ళిపడింది. వెనక్కు తిరిగిన వీపుమీద కళ్ళు త్రినేత్రాలైనా, హృదయాన్ని చదవలేనన్నట్లే నిప్పుకుంది. ఆగలేక కప్పకూలినట్లు కూలిపోయింది.



# "తీరుబాటు"

—ఎ. ఎల్. కాంతారావు

సమాధానంరాని నిముషాల గడియకలోనే "నువ్వు ఇప్పుడు చెప్పలేవు. ఈ విచిత్ర విభిన్న పరిణామాల స్వరూపాల్లో ఆలోచించలేవు. నిర్ణయ మున్నా చేసుకోలేవు.

ఒక్కటిమాత్రంఅడుగుతున్నా.ఆనిర్ణయాన్ని ఎటు మొగ్గినా భరించుకుని తట్టుకోగల ధైర్యం వుంది. ఏదైనా శుభం అనుకున్నది అశుభంక్రింద నాలో జ్ఞానం వచ్చినప్పటినుండీ జరుగుతోంది. అందువల్ల నా హృదయమే పిడచకడుతోంది. నాఉసికే నాకు స్వార్థం కల్గచేస్తోంది."

ఒక్కసారి వెనుతిరిగి చూచి, పోర్టికో తలుపు తీసి బయటకు వెళ్ళేడు. రాలేని వెన్నెల తలుపు సందులనుండి చీకటితో నెయ్యం చేసుకోడానికి చేతులు చాస్తోంది.

* * *

'ఎంత క్రూరంగా అడిగేడు బాబు విషయం' అని తట్టినా, తను నిర్ణీత, నిర్ణేత కూడా అవలేని స్థితిలోనే వుండిపోయింది. ఆనాడు కోర్టు దిగినప్పటినుండీ ఒక్క బాహిక మమకారం తప్ప, హృదయం చచ్చిపోయింది. సంవత్సరాల్లో అల వాట్లు, వాడిదగ్గర తనలో తనకి రాచపుండు అయ్యింది.

మొదట్లో అవ్యక్తంగా, వాణ్ణి రొమ్ములకు హత్తుకున్నప్పుడు, వెర్రిగా పోలికలు వెతుక్కుంది. ప్రతీఛాయా జ్ఞాపకంలో పోల్చుకుంది. ఒక్కొక్క సారి ఆయనివి, తనవి అందులో మిళాయింపుగా కన్పించేవి. అవి లేనట్లు, ఏదో నూత్నవ్యక్తి అన్న తలంపూసారించేది. అప్పుడు మూకుళ్ళో పేలాప గింజ అయి ఒణికిపోయేదు. ఈ నిర్ణయాల్లో ఏదారికి రానే రాలేక పోయేది.

మనసా, వాచా ఆయనకి తను సర్వస్వంఅర్పణ చేసింది. ఆయనే తనమనుకుంది. ఆయన కోసమే ... వుండి పోయేను అనే సర్వస్వం మార్చిపోయి, ... భూరుల్లో ఆ ఫలమైంది.డానికి పర్యంకంలా బాబుని నిలబెట్టేసింది. ఆస్థానం పెరిగి, చిలు వలూ పలవలూ వేసి, పుష్పింపుయ్యడానికి తయా రుగా ఉన్నప్పుడే డాక్టరు నరికి వేసేడు. జీవితం, అప్పటివరకూ చేసిన త్యాగం కూడా, నిస్సారంగా, ఒక్కసారి గాలివానవచ్చిసిర్జీవమైనట్లు అయ్యింది.

తన గాయం. అది మాననన్నట్లు రక్త స్రావ్యం మానేటట్టు లేదు. ఏమాయా, మర్మం ఎరుగక, ఆయన మీద నిల్పుకున్న, ఆరాధన, ప్రేమ,మననంకూడా, బలిమీద డాక్టరు పెట్టేసి, తన్ని పతనం చేయించేడు. తనస్వరక్తం అనుకుని ఆమొదట్లో తన రొమ్ము కుడువ పెట్టింది. వాట్ల హత్తుకుని జోల పాడింది. కాళ్ళమీద పెట్టి ఉగ్గూపట్టింది. అదంతా ఆయన పర కీయం అన్నట్లే అయి పతనం చెందింది. పతనం ఎంత క్రూరంగా వుందో అని ఎలుగెత్తేట్లు అయ్యింది.

పరాయి బిడ్డడు బాబూ! ఇదే తలంపు చిమ్మింది. తన్ని తాను క్షమించుకోలేదు. తన పవిత్రత,ఆరాధన, కూడా వధ్యశిలమీద కెక్కి నట్లే అయిపోయేయి.

ఇప్పుడు 'బాబూ' అంటే నిర్ణీతంగా మనస్సు లోని సముద్రమథనం భావన చెప్పలేకపోతోంది. ఉద్భవించిన హాలాహలంలో తన్ను నైతికంగా పతనం చేయించి పవిత్రత, అర్పణ, కూడా ఎంత విశ్వామిత్ర వతుగా చెయ్యాలో చేసిన వాడు అవి అరచేటట్లు చేస్తోంది. యీ ఉద్వేగం— ద్వేషించి పగతీర్చుకోవాలన్నట్లు ముందుకు తోస్తోంది.

ఎంత సాఫీగా విమర్శ చేసుకుందామనుకున్నా యీనాటి యీ తాళికట్టు అప్పటి నుండివుచ్చులు పన్ని, ఉరులు బిగించి, ఆఖరుకు తన్నే, తన యవ్వన అర్పిత శరీరాన్నే తన కోర్కెలకు ఆశ లకు ఆహుతిచేసి, తనబిడ్డకోసం మాతృ స్థానపు బానిసగా చేసుకుందామనే తలంపులోనే చేశాడు అన్న చర్య, అనుస్రవణికూడా కలవరింత కాలేని సత్యాలవుతున్నాయి.

తను విధవగానైన తర్వాతనే పురుడు, పురు డులో ద్రోహం, తర్వాత ఎత్తుగడ, విడబాటూ ఆఖరికి వురి అన్నట్లు పునర్వివాహం, ఆఖరుకు యీరాత్రి ఇవన్నీ సంపుటాల్లో తన్ని,తన పవిత్ర తని కూడా కలుషితం చేశాయి. తను ఆయన, ఆత్మకు నిట్ట నిలువునా కృతఘ్నత చూపిం చేట్లు చేసేయి. ఇక మిగిలింది ఏముంది?

దుఃఖం వచ్చింది. ఎదురుగా ఆయన రూపం సృజనాత్మకమయ్యే గగ్గోలు పెడుతున్నట్లు తట్టింది.

"అత్తగారూ! డాక్టర్ను మీరూ మీకొడుకు స్థానంలో ఎల్లా ఒప్పుకున్నారు" అడగాలన్న ఆవేశం......

మేడిమెట్లమీద ఎవిడ వస్తోంది. కూడా అనినాయిలా వున్నట్లే వాళ్ళ చప్పుడూ. పుర మాయింపులున్నా అన్నీ తమకోసం. రాత్రల్లా అలసిపోయేరు మధుర సంభూతిలో అన్నట్లు ఆనందం అందలం ఎక్కినట్లు.

ఇంకో క్షణంలో తలుపులు ఏడువడుతాయి. తన్ని చిత్రవధచేసే ప్రశ్నలు.... నాట్లకి రహస్యం, సిగ్గు, ఎగ్గూ కూడా వుండవు. కళ్లలో కలికం పెట్టే వాళ్ళు వెతుకుతారు. కుమిలిపోయింది.తను ఎంత విలువల్లేని వ్యక్తి అయిందో అని.

అప్రయత్నంగా పోర్టికో తలుపు వైపు చూసింది. అవి మూసే వున్నాయి. సన్నటి ప్రశాంత ఉఛ్వాస నిశ్వాసాలు తుంబురా లాగే వినబడ్డాయి. ఇంత ప్రశాంతంగా అతను ఎల్లా నిద్ర పోగల్గాడు. తను కన్నైనా మూయ్యలేని బుంజిల్లో రాత్రల్లా గడిపి, వేగుచుక్కపొట్టల్లో తలపెట్టుకుంది.

"కోడలా!" అంగల్లో అడుగుల్లో అరవై ఏళ్ల అత్తగారు దగ్గరగా వచ్చేసింది. అంబరమైన ఆనందంలో కళ్ళు మెరిసి పోతున్నాయి. నవోఢలా ఆవిడ సిగ్గు. గదంతా పర్యవేక్షణలో, చిరునవ్వు బోసినోట్లో చిలుకుతుంటే :

"అబ్బాయిని ఒక్కరాత్రిలోనే కనపడకుండానే చేసేసేవా?" అని జబ్బలు వూపేసింది.

ఘంగుమన్నట్లు ఒదిన నవ్వేసింది. పసికట్టినట్లే "ఒక్క ద్రాక్ష పండైనా యివ్వని,పాలేనా త్రాగించని, మిఠాయి అయినా తినిపించనంత తీరుబడిలేని స్థితిలోనే వుండిపోయేవా ఒదినా?"

"ఆ!" అని క్షణికం అనగల్గిన అత్తగారు నవ్వేస్తూనే పొదివిలోకి తీసుకుంది. శిరసు మూర్కొనించింది. "ఇంటినిండా పిల్లలు కావాలి కోడలా" అనేసింది.

ఒదిన అందుకున్నట్లే "ఒదినా! ముందర మేనరికం కల్పుకోవాలి. లక్ష్మిలాంటి అమ్మాయి మాత్రం కను" బుగ్గలు పుణికింది.

"ప్రభూ!" అనే గగ్గోలితమయ్యింది. కళ్ళు చేతుల్లో దాచుకుంది. విన్న శ్వాసల్కి శృతులు కల్పుతూనే, హోయలైన ఉద్రిక్తంలో "శుక్కుణ్ణి చూపించి నిద్ర పోనిచ్చి వుంటావు! కోడలా....దా! స్నానం చేసి నువ్వే మేల్కొలుపు......." భుజం మీద చెయ్యి ఇనక కప్పుటాలు.

ఎంతగా విధి తనకు ఎదురు తిరిగి త్రిశంకత్వం ప్రాప్తించేట్లు చేస్తోంది! తన్ని తాను తిట్టుకున్నా ఇప్పుడు ప్రాయశ్చిత్తం అయి, సర్వమంగళ అవలేదు. బలీయమైన పదాతులు ఆక్రమణలాగే వుండి పోతోంది. ప్రతి చర్యా! అనుకున్న మాటలు నోరు పెగలనియ్యటం లేదు.

మెట్లు యిరువురి మధ్య వుండే దిగింది.

"అమ్మా! ఒదినె అక్క అన్నయ్యతోనే మాట్లాడుతుందట. ఇంకెవ్వరితోనూ కూడా నోరు విప్పదుట. ఇందాకటి నుండి ఒక్క ముక్కయినా మనతో మాట్లాడిందా?" విసురు మెట్ల చివర వున్న పరివారం సిగ్గుతో నవ్వుల్లో బుగ్గల్ని దాచుకున్నారు.

అత్తగారు నిండిపోయిన సరస్వతే అయిపోయింది. తర్వాత ఘడియల్లోమల్లెపువ్వుల్లో పెట్టినట్లే అణకువవై పోతే నడపేనుగేఅయ్యింది కోడలు.

"అమ్మా!" బాబు ఉరుకులురుక్కుంటూనే పరుగెత్తుకు వచ్చేడు. అచేతనంగా చేతులు చాచి తీసుకున్నా, రాత్రి జరిగిన మథనంలో,వాటల్లో జీవం లేనట్లు తట్టింది.

"అమ్మా! రాత్రి అమ్మమ్మ ఎంత మంచి కథ చెప్పిందనుకున్నావు. నువ్వు వింటావా చెప్పనా?" తన మొఖంలోకే చూచేడు. అందులో "ఉ" అనవూ అన్న ఉద్రిక్తత ఆగింది. తన్ని కదులుస్తోంది. వాడెవడు? అన్నకోపం, క్షభితం, ఓర్పెడ, పెంచిన మమకారం, ఇంకోపెడ త్రాసులఅయి ఆగలేని ఉగులోనేవుండిపోతున్నాయి. తల వూపింది. వూపలేదనుకున్నా అది వూగింది.

"ఓ రాజుకు ఏడుగురు కొడుకులు. వేటకు వెళ్లారట. ఏడు చేపలు తెచ్చేరట. ఎండ బెట్టేరుట. ఒక్కచేప ఎండలేదట... అమ్మా ఎందుకు ఎండలేదే?" ప్రశ్న.

వంశాల్లోయీకథ ఎన్నోసార్లు సంతతికి చెప్పబడింది. ఉ కొట్టేరు వాళ్ళు.... ఐహిక ఆముష్మికల్లో తేలిన అర్థం ఉందని అనుకున్నారు. అయినా ప్రశ్న వేయకనే వుండి పోయిన పౌరోత్యం అది వుండి పోయింది. "చేప ఎందుకు ఎండలేదే?" తనకే తెలియదు. అమ్మమ్మ ఆయన, డాక్టరు, బాబూ, ఒదిన, పరివారం వీళ్లంతా పండిపోయినట్లు, ఎండిన చేపల్లో ఒకట్లైనట్లు వున్నారు. తనొక్కర్తకే ఎండలేక దుబ్బువాటు వచ్చినట్లయింది. ఆవు రానే లేదు. పైలాడు మేయటం లేదు. ఇంకా ఎన్నో...

సమాధానం రాలేక పోవడంతో తల తడుముకున్నట్లే అయితే చికాకు, కోపం రవులుకున్నట్లే "నువ్వు పెద్ద అబద్ధాలకోరువి. నాన్న అని ఎందుకు చెప్పేవు కావూ ?" అన్నాడు.

పల్లేరుకాయలమీదకూర్చున్నట్లేఅయ్యింది.

"ఆ డాక్టరు నే ననుకున్న నాన్నకాడు"

"అయితే ఎందుకు పెళ్ళిచేసుకున్నావు ?"

ఏం సమాధానం చెప్పగలదూ ? ప్రశ్నపెద్దది, వయస్సుచిన్నది అయినా తన్ని తికమక పరచింది. తన సంబంధం, పాత్ర విడమరచి చెప్పినా అర్థం కాదు. గ్రాహ్యం అయినా వాడు ఏమీ చెయ్యలేడు.

"ఆయన చచ్చిపోయేరు"

"ఎవరూ ? నాన్నే!" దుఃఖం ఆగనట్లుగా ఏడ్పు మొఖంలోనే అంటూనే "అమ్మమ్మా ? నాన్న చచ్చిపోయేట్ట. . ." అని ఇంట్లోకి ఏడుస్తూనే పరిగెత్తేడూ

గుండె ఆగిపోయింది. ఏడ్పువచ్చింది. కూలిపోయింది.

అంతవరకూ అతను మెట్లపైనుంచుని, జరిగినదంతా చూస్తూ వింటూవున్నాడన్న ధ్యాసే లేకపోయింది. కోడలు చూడనేలేదు. మెట్ల దగ్గిర పోనస్తూనే :

"ద్రోహం, కృతఘ్నత, కుచ్ఛితం ఇవన్నీ చేసినవాడికి, నేననుకున్నా నాకు బాధ కల్గదు. ఎప్పటికైనా సత్యం బయట పడుతుందన్న ధైర్యం నేను ఒదులుకోలేదు కాబట్టే. నన్ను ఏవిధంగా చిత్రవధ చెయ్యాలనుకున్నా చెయ్యడంలో ఔన్నత్యం వుంది. సమవుజ్జీల మవుతాం. ముక్కుపచ్చలారని వాడిని హింసించి, నీ పగ ద్వేషం, కోపం, నా మీద తీర్చుకున్నా అది మూర్ఖత్వం అవుతుంది. పిరికితనంలో జడత్వం.

బాబు నా కొడుకు. నా రక్తం పంచుకున్న మూర్తి. అంతగా వాణ్ణిచూడలేను అనుకుంటే నేనే తీసుకు వెళ్లిపోతా! వాడిని నువ్వు నీజీవితంలో చూడలేనంత దూరంగానే తీసుకువెళతా!

ఆ కార్యచరణ తర్వాత నువ్వూ, నేను కూడా ఎవరి స్వార్థాల్లో వాళ్ళు పుట్టే ములకలు వేసుకోవచ్చు. జయించే మని ఇంటి కప్పులు ఎగిరిపోయేట్లు దుంధుభులు మ్రోగించుకోవచ్చు" వెనక్కుతిరిగి రెండడుగులు వేసేడు.

రణగొణంగా ధ్వనే అయితే ఆగిపోయేడు. బాబుని చంకన వేసుకుని, తడారని కన్నీళ్లల్లోని తుడుపుల్లోనే అత్తగారు "కోడలా! నాన్న చచ్చిపోయేడన్నావా? వాడి దగ్గరా ? ఎంత క్రూరంగా అన్నావ్ ? పంచప్రాణాలు వాడిమీద పెట్టుకున్నా! వాడే. . .వాడే. . ." ఇక మాట్లాడలేక పోయింది.

బుగ్గుమన్నట్లు మండిపోయింది. ఒక్కుమ్మడి లేచి "నన్నూ. . .నన్ను. . ." ఇక అనలేకనే గబగబా మెట్లు ఎక్కేసి, గది తలుపులు బిడాయించుకుంది.

ఆయన రూపం! ఇప్పుడు ఈ క్షణంలో ఎంత నిరూపించుకుందామనుకున్నా, ఎదురుగా రావటం లేదు. క్రిందనున్న తనవాళ్ళనుకున్న వాళ్ళందరూ కూడా చెరోకుంచె పట్టుకుని, మసిపూసేసేరు. కీలు కీలుకు అంగ అంగాన్ని కూడా ఛిద్రంచేసి మాయం చేసినట్లే చేసేరు.

63 పేజీలో

# కథకు కథ

(40 వ పేజీ తరువాయి)

స్పర్శ, మననం వుండి, తను శూన్యంలో తలంపుల మధ్య ఏకత్వంతో పవిత్ర తప్ప, ఇంకోటి మిగలలేదు. మిగిలినీయనుకున్నా, తను ఆ మొదటిరోజుల కన్న ఇప్పుడు మరంత పాప పంకిలంలో తప్తమయ్యేనన్న శూలప్పోట్లు తప్ప ఇంకేవి లేవు.

మనసార ఏడ్వాలనుకుంది. కన్నీళ్లే కరువై పోతున్నాయి. ఎండిపోయినట్లే అవి ఇగురుకు పోయేయి.

• • •

తను గదిలో మూడురోజులైంది ఉండిపోయి. ఇన్నాళ్ళూ డాక్టరు రానేలేదు. బాబు కనపడలేదు. అత్తగారు పొలిమేరల్లోకే చూడలేదు. ఒదిన పొడసూపనేలేదు. తన ఒంటరితనంలో తాను, ఆ ఆ కాలాల పోషణ పదార్థాలను తెచ్చేదాసీది తప్ప ఉండిపోయింది. ఇంచుమించు వాళ్ళంతా తన్ని వెలివేసినట్లే చూచేరు.

ఆనాడు తన అనదలసిన మాటలు అనలేక క్షుభిత హృదయంతో పారిపోయి వచ్చేసింది. కాని అనలేనిక్షోభ చీకట్లుల్లా సాగుతూనే వుంది. తన పవిత్రత, సమర్పణ కూడా పెద్ద చీకటి లాగే వుంది ఇప్పుడు.

ఈ సమయంలో అత్తగారు వస్తుందని అను కోలేదు. దగ్గరగా వస్తూనే ప్రక్కగా కూర్చుంది. ఆరోజు తనచర్య ఆవిడిలో రేఖల్లే పులిమింది. క్షణికం 'వృద్ధాప్యం వచ్చినా ఆవిడకు హృదయ విదారకపు కష్టాలు పోనేలేదు. అనునీయం కల్గింది. ఆవిడ దగ్గరగా తీసుకుంటూనే.

''కోడలూ!. . .'' ఇక చెప్పలేని విరుద్ధంలో ఉరిపెట్టుకున్నాయి. ఆవిడ ఒడిలో తలపెట్టు కుని తను శాంతత పొందింది.

''అన్నాళ్ళూ డాక్టరంటే నీకు ఆపేక్ష అను కున్నా. అపోహ పడ్డా. కనీసం బాబు కోసమైనా డాక్టర్ను ప్రేమించి సుఖపడగలవనుకున్నా. కాని. . .నాజీవితమే మొదటినుండీ వ్యతిరిక్తపు గళ్ళలోనే వుండిపోయింది. ఆయన వాడినొక్క డినే ఇచ్చి వెళ్ళిపోయేరు. వాడు అంతేచేసేడు. ఆ ఇచ్చినదైనా వైరుధ్యాల్లోఅస్రకమం అయింది. ఇక మిగిలింది నేను. ఈ హృదయంలో ఆక్రోదన అంతే. . .

నా జీవితమే, ఈ వ్యర్థపు బ్రతుకే నీకున్నూ ఒరవళ్ళు ఎందుకు అవ్వాలనే నామనస్సు దిట్ట పరచుకున్న. దానికి రంగులు వేసే. ఆడంబర మైన ఆశలో దానికి పట్టంకట్టే. అది డాక్టరు, బాబు, ఒదినె కోసం కాదు. నాకోసం. . . నాలో మండుకుపోతున్న పిపాసకోసం. . .'' ఆగింది ఆయాసంలో. . .

కోడలు తెల్లబోయిన్న ఓసారి తలెత్తి కళ్ళలోకి చూచింది.

''పిపాస. . నా వంశంలో మవ్వూ నేనే మిగిలేం. కనీసం ఈ త్యాగంవల్ల నీవల్ల, నీలోంచి, వంశం పేరుమీదుగా నలుసు అంకురార్పణమైతే, వాడి మీద నా ఆశలు, వంశపారంపర్యాలు కూడా నిల బడతాయనే. . కోడలా ఆ ఆశతోనే. . . నేనింకా జీవిస్తున్నా. . .''

ఏమిటి తను వింటున్నది ? ఈ వంశాలకోసం అర్పణ చేసిన అత్తగారేనా మాట్లాడేది ? ఏమిటి ఆడుగుతోంది ? ఈ ఆస్తులు, ఐశ్వర్యాలకు వారసుడు. తన శరీరంలోంచి ? తన అన్నపదం లో ఎంత నిర్లిప్తత వుందో ?

తాదాత్మతగా తనకి ఓ కొడుకు. వాడు పుట్ట డం. వంశాల గౌరవంలో ఆవిడ దగ్గరగా తీసు కోవడం. . పెరిగి. . తన వూహలు ఎంతవరకూ పెరుగుతున్నాయో అంతవరకూ ఉన్నది. . ఉదయ కిరణాల్లోని వెల్తురు. . . క్షణికంలో శిస్తం శరీరం పొంగింది.

''నాకోసం కోడలూ! ఆస్తికి పట్టిన పావం శాల ఉన్నతికోసం. దాని అంత్యగీత నేను గియ్యలేక కోడలూ! నీమీద నేను పెద్ద ఆశలు నింపుకున్నా. ఇవి కాళ్ళు అనే అనుకో! నా కోర్కెమన్నించవూ?'' ప్రార్థించింది. . .

ఔను, కాదు అన్న సమాధానం ఇవ్వకుండానే, మెట్లుదిగి పోయింది. తనే గదికంతా ఒక్కర్తె మిగిలిపోయింది. . . విశ్వవిశాల ప్రపంచంలో ఏకాకిగా ఉన్నట్లే.

అత్తగారి కోర్కె సమంజసంగానే తట్టింది. అది సహజం కూడా అనిపించింది. వెనుకగా 'మేన రికం కల్పుకోవాలి, మహాలక్ష్మిలాంటి పిల్లని ముందు' అన్న ఒదిన మాటలు గిలాబావేసి, రంగు లు దిద్దినట్లుగా వున్నాయి..

డాక్టరు ఒప్పుకోగలడూ, లోకంలో తాళికట్టి వితంతు ఉద్ధరణకు, పుట్టబోయే సంతతి తల మానికం అవుతుంది. అతని మొగతనాన్కి గీటు రాయిక్రింద అవడం తథ్యం. ఆ మైకంలో పొంగిపోతాడు. వెలుతురు వెనుకాలచీకటి వుందనీ మర్చిపోతాడు.

ఇక మిగిలింది బాబు. కొడుకనుకునే పెంచిన ఆరాధన, ప్రేమ కూడా, వాడి కళ్లెదురుగానే ఇంకొకళ్ళకు అర్పితం అవడం వల్ల మొదట్లో మ్రింగలేక పోవచ్చు. ఈ విధురత్వంలో ఆనాటి వరకూ ఈ పోషణా పీయూషంతోనే తను నిం డింది. దాని విజృంభణవల్ల, మళ్ళీ తను పగ తీర్చుకోగలదు. డాక్టరు మీద, ఆఖరుకు బాబు మీద. వెనువెనుక చాటునున్న తన్ని సభకు రాజేసిన ఈ లోకం మీద. . .

వూగింది. డోలహరణంలాగే కోడలు,ఉరు కులు వేసింది. . . త్రాళ్ళుపటుత్వం,వూపిరి తిరిగిన వూపులోనే చాలా కట్టుదిట్టంగా, వున్నట్లు భావన పొందింది.

ఆ సాయంత్రం. . సావిట్లో కూర్చున్నప్పుడే బాబు దగ్గరగా వచ్చేడు. తను పొదిలిలోకి తీసు కునే ధైర్యం వచ్చినట్లే, లాలించింది. కబుర్లు చెప్పింది. నవ్వింది. నవ్వించింది.

''అమ్మా''

ఉలిక్కిపడింది. పిలుపులో ఏదో అవ్యక్తం వుంటే.

''నాకు తమ్ముడు పుడతాడని అమ్మమ్మ అంది. నిజంగానా ?'' జబ్బలు వూపు తున్నాడు. ఏం చెప్పగలదూ ?

''అత్తయ్య అంది చెల్లెలే పుడుతుందని ?''

ఎత్తుకు పైఎత్తుల్లా వున్నాయి వార్తలు. తను మూగపోతోంది. కళ్ళల్లోకి ఓసారి చూ చింది.

''నాకు తమ్ముడే కావాలి. నా బొమ్మలన్నీ వాడికి ఇచ్చేస్తా. ఇద్దరం రోజూ ఆడుకుంటాం. మరి. .మరి తమ్ముడికి నేను లోజూ అన్నం కలిపి పెడ్తానమ్మా. . కథలు చెపుతా, ఎత్తుకుంటా... అమ్మా... నాకు తమ్ముణ్ణేఇయ్యి.. ఇస్తావు కదూ ?'' వూపిరి సలపని ఆవేదన అది.

''అమ్మమ్మా, తమ్ముడు.—.నేను ; రోజూ కారులో షికారుకు వెళతాం...''

ఏం చెపితే అర్థమవుతుంది ? తను ఎల్లా చెపితే... అనుకున్నా, మూగతనం తప్ప ఇంకొకటి రాలేకపోయింది.

''ఏం అమ్మా మాట్లాడవూ? కోపం వచ్చిం దా ? నేనేం చేసేను..'' కంఠం రుద్ధపడింది. తను కట్టవులు వెయ్యలేని చెలియకట్ట. దగ్గ రగా తీసుకుని హృదయానికి హత్తుకుంది. ధనుష్కోటే అయ్యింది.

• • •

ఆరాత్రి అపసవ్యపు నాల్గురోజుల క్రితపు చర్యా, సవ్యమే అయ్యింది. ఒదిన, పరివారం కూడా గత ఘంటన్నరనుండీ తన్ని అలంకరణలో నింపేసేరూ. కబరీ భారం మొయ్యలేని మల్లె ల్లా చీకట్లకి వెల్లవేసుకున్నట్లుగా వుంది. జరీ పేటంచుతెల్లచీర పారాణి పెట్లోపాదా లకు, మొగలిపొత్తల్లో కౌగలింపు చేస్తోంది. వెయ్యి వసంతాల్లా దీపాలున్నా, కనపడనిచీకట్లు కళ్ళు నిగారించినట్లే మూల మూలలు నక్కి చూస్తున్నై.

బులబులాగ్గా ఒదిన చెవుల చివుళ్ళకు అత్త రువు పూస్తూనే, వేళ్ళ సందుల్లో చోళీ సందుల ల్లోకి పోనిచ్చింది.

చచ్చేంతసిగ్గు పుట్టములకలువేస్తే కుంచుకు పోయి, మొఖం చేతుల్లో దాచుకుంది.

''ఒదినా అంత సిగ్గయితే ఎల్లా. ఆడపడుచు అర్థమొగుడు. తెలియదా ఏం ?'' కిలకిల నవ్వింది సంభూతి ఓ అనుభూతిలా.

''తిలకం దిద్దుకో ఒదినా''

లేచి నుంచుంది. ఎదురుగా నిలువుటద్దం. ఎవర్నో చూస్తున్నాననుకున్న మార్పు. ఎంత త్రుటికాలంలో తన మారింది. ఇంత యవ్వనం, రూపం, అందం, హాయలూ కూడా ఇన్నాళ్ళూ, తన్ని నిద్ర పోగొట్టేసే యున్నట్లే కన్పించింది. అవన్నీ ఇప్పుడు మళ్ళీ నిద్రలో నుండి మేల్కొని ఒళ్ళు విరచుకుంటున్నట్లయ్యేది.



నోటి లెక్కలు — ఎ. ఎ. వి. నరసింగరావు

నిర్లిప్తంలో, నిక్షేపణ ఆధిపత్యం వహిస్తే, విలుచుండే పోయింది.

''ఎంతసేపు ఒదినా! అన్నయ్య అక్కడ తహతహలాడి పోతున్నాడు. నీ అందాన్ని అన్నయ్య పొగడుతే వినాలి కాని నీ అంతట నువ్వు చూస్తూ కూర్చుంటే ఎల్లా?''

తుళ్లిపడ్డట్టు ఛురిక. అదేమాటలు యిది వరకు..... కాని వత్సరాల క్రితం తను వింది. అప్పుడు పరిసరాలు, పరిస్థితులు కూడా వేరు. అచేతనంగా తిలకం తీసింది... చెయ్యి ఎత్తింది. ఉపక్రమించేటప్పుడే... ఆయన పగిలిన అద్దం అయి ఎదురుగా గోలెట్టేసేడు...

ఎత్తిన చెయ్యి శిలే అయ్యింది. ఖంగారులో ఒదినే పరిచేస్తూ నడుం మీద చెయ్యివైచి మెట్లు దగ్గరకి నడిచింది.

దారిలో ఎదురైన అత్తగారి కాళ్లకు ఒంగి నమస్కారం పెట్టింది. అణుకువ భక్తి పవిత్రత మువ్మూర్తులైతే జావాన్నే వదిలినట్లు ఉధృతం ఒణికింది.

ఒకటి, రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు..... మెట్లు ఎక్కింది. ఛురిక పోటు తిన్నట్లే కాళ్లు ఆగిపోయాయి. ఆయన భౌతికం అప్పుడు మాయమై ఆధ్యాత్మికం అయింది. తనలో ఆయన ఆరాధన అప్పటి నుండి కూడా మొలకలెత్తి ప్రమాణమైయ్యింది. తను లేనని పించే ఉన్మత్తతా ఇచ్చి శాంతి నిచ్చింది.

ఆ శాంతి అంతా కూడా 'రాణీ!' నువ్వు యీనాడు నన్ను నిలువునా కాల్చేందుకే వెళుతున్నావు' అన్న పిలుపే. కంఠనాళాలు ఉరి పడ్డట్టు శరీరం ఒణికింది. గిజగిజలాడింది.

ఒదిన ఆసరా ఇంకా ఆరేళ్లు ముందుకుతీసుకు వెళ్లుతోంది. ఆయనతో తన జీవనం అప్పుడే ప్రారంభమైంది. తనూ ఆయన ఇరువురూ లేనట్లు సాగిన మధుర ప్రశాంత ఝరి అప్పుడు. అదే 'ఆయనకు యీరోజు నువ్వు మెడకు తగిలించే ఉరిలో మేం కూడా చచ్చి పోతున్నాం'' అన్నాయి..... గుండెల స్పందనం హెచ్చింది. చెమటలు క్రమ్మేయి. ఒణికిపోయింది. అడుగ సారనే లేదు. అది తన చేతిలో లేనట్లు... గది తలుపు వరకు రానే వచ్చేరు.

''ఇన్నాళ్ల నీపవిత్రత, అర్పణ, త్యాగం, అన్నీ కూడా నిన్ను వ్యభిచారిక్రిందే వేసేశాయి. ఆ అత్తగారు, ఒదిన, డాక్టరు, ఆఖరుకు బాబు కూడా మానవుల్లో పవిత్రతేమిటి? అంతా నిన్ను కులటగా చేయడానికే ఉన్నారు. నువ్వా లోకంలోని ఓ స్త్రీవే'' అంది హృదయం.

వ్యభిచారం! పిడచకట్టుకు పోయింది. నిజం తను కులటే అయింది. అవబోతోంది. యీ తలుపు అడ్డంతో అది పర్దా తొలగించుకొని ఎంత తాళికట్టినా వ్యభిచారిణివని నీ హృదయం నీకు ముద్ర వేసేస్తోంది. ఆయన అంటారు. ఎలుగెత్తి ఏడుస్తూ హృదయం పగిలిపోతోంటే;

ఇన్నేళ్ల బ్రతుకూ తన్ని వ్యభిచారిణి చేస్తోంది. దుఃఖం, కోపం, ఆవేశమయ్యాయి. గది తలుపులు తన్ని నెట్టి యీ పాప పంకిలంలోకి గొళ్లెం పడిపోయేయి. వాళ్లంతా బయట నవ్వుతున్నారు తన్ని చూచి. హేళనగా వెకిలిగా. . వింతగా. .. లోకం పరిహాటన్నట్లుగా...

ఎదురుగా డాక్టరు!!

హిందూ మత సాంప్రదాయంలో ఉన్న సతీత్వమంతా మూర్తీభవించిన, రౌద్ర కాళితా యుతంలోనే ''నేను వచ్చే! డాక్టరూ! నీతో వ్యభిచరించడానికి.... దా.....''

''వ్యభిచారిణి... కులట... '' దుఃఖం నరాలని తోడేసి, బిగించి, పీక నులిమేసే విజృంభణలోనే కుప్ప కూలింది. చేతనం దాటి అచేతనంలోనే ఆవిర్భూతం అయ్యింది.

తెలివి తెచ్చుకుని, చూచే గొల్లుమన్నాడుడాక్టర్ బిలబిలా వాళ్లు వచ్చేరు. రోదనం రోదసీకుహరాన్నే అందింది. అత్తగార్ని పట్టుకునే లేక పోయేరు.

దగ్ధం. తను దగ్ధం ఆయ్యేడు. తనేమిటి? యీ కర్తకార్య, కర్మల్లో తనెవ్వరు? తన చర్యలకు కర్మ ముడిపెట్టినా అర్థం చెప్పుకో లేని ఆవేదన. తిరిగిన కన్నీళ్లు కోడలు పాదాలమీద పడినాతన పాపం ఉపసంహరింపబడదు:బడలేదు.

ఒంగి ఓసారి పాదాలు కళ్లకద్దుకునే బాబు చెయ్యి పట్టుకుని డాక్టరు మెట్లు దిగేడు. సావిట్లో నడిచేడు. వీధిమెట్లు దిగేడు. తోట దాటాడు. నడక.... తనెక్కడికి వెళుతున్నాడు. అవి ధ్యాసే లేదు.

ఆవరించుకున్న చీకటి. సాగిన ఛాయల్లో జీమూతాలు. వికృతాలు. రుధిరహోమాలు.

అచేతనంగా బాబు మెడలోని తాయత్తు విసరి గలిగినంత దూరంలో విసిరేశాడు.— 'పూజారి!' అన్న ఒక్కటే పిలుపు.

చీకటే చెప్పింది. వెలుగూ చెప్పింది.

ఇది భావనే అవవచ్చు. తార్కికం లేక పోలేదు. దృశ్యం ద్రష్ట అన్నవి చీకటీ వెలుగూ కూడా అవవచ్చు.

Printed and Published by S. V. Swami, B.A., at The Andhra Prabha Press, Gandhinagar, VIJAYAWADA-2.
Editor: Neelamraju Venkata Seshaiah.